# ప్రయాణికులకు రైల్వేశాఖ భారీ గుడ్ న్యూస్.. 908 ప్రత్యేక రైళ్లకు గ్రీన్ సిగ్నల్..



సమ్మర్ వేళ రైల్వేశాఖ ప్రయాణికులకు గుడ్ న్యూస్ తెలిపింది. రానున్న మూడు నెలల పాటు భారీగా ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఈ మేరకు రైల్వే బోర్డు ఆమోదం తెలపగా.. అనంతరం నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. పలు మార్గాల్లో వీటిని నడపనున్నట్లు స్పష్టం చేసింది. ప్రయాణికులకు రైల్వేశాఖ శుభవార్త అందించింది. వేసవికాలం సెలవుల కారణంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఈ వేసవికాలం మూడు నెలల పాటు ఏకంగా 18 వేల 262 ప్రత్యేక రైళ్ల ట్రిప్పులను నడిపేందుకు సిద్ధమైంది. సెంట్రల్ రైల్వే 3082 ట్రిప్పులు, ఈస్ట్ సెంట్రల్ రైల్వే 2711, నార్త్ వెస్టర్న్ రైల్వే 2245 ట్రిప్పులను తిప్పనుంది. వేసవి సెలవుల కారణంగా ప్రయాణికుల రాకపోకలు పెరిగాయి. పర్యాటక ప్రదేశాలు, ఆలయాలకు వెళ్తున్నారు. దీంతో రైళ్లల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. ఈ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని రైల్వేశాఖ వెయిట్‌లిస్ట్‌లను తగ్గించడం, సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు, మరింత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించేందుకు పలు మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టింది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన, మెరుగైన ప్రయాణం అందించేందుకు ఈ స్పెషల్ రైళ్లను తీసుకొచ్చినట్లు రైల్వేశాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

### 908 ప్రత్యేక రైళ్లకు ఆమోదం

ఏప్రిల్ 15వ తేదీ నుంచి జులై 15వ తేదీ వరకు ఈ సమ్మర్ స్పెషల్ రైళ్లు నడవనున్నాయి. మొత్తం 908 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది. ఇవి 18,2358 ట్రిప్పులు తిరగనున్నాయి. వీటిల్లో 660 రైళ్లను 11,294 ట్రిప్పులకు ఇప్పటికే నోటిఫై చేశారు. ప్రయాణికులు వీటిల్లో ముందుగానే బుకింగ్ చేసుకోవచ్చని, మెరుగైన ప్రయాణాన్ని పొందవచ్చని రైల్వేశాఖ స్పష్టం చేసింది.

### ఏ జోన్‌లో ఎన్ని..?

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 124 రైలు సర్వీసులను ప్రవేశపెట్టేందుకు ఆమోదం తెలపగా.. వాటిల్లో 76 రైళ్లకు నోటిఫికేషన్ జారీ చేశారు.

ఇక పశ్చిమ రైల్వే పరిధిలో 106 రైళ్లకు గాను 92 రైళ్లను ఇప్పటికే నోటిఫై చేశారు.

నార్త్ వెస్టర్న్ రైల్వే పరిధిలో 76 రైళ్లకు ఆమోదం తెలపగా.. వాటిల్లో 62 రైళ్లకు నోటిఫికేషన్ జారీ చేశారు.

ఉత్తర రైల్వే పరిధిలో 76 రైళ్లకు ఆమోదం తెలపగా.. 56 రైళ్లను నోటిఫై చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

సెంట్రల్ రైల్వే పరిధిలో 74 రైళ్లకు గాను 70 రైళ్లను నోటిఫై చేశారు.

దక్షిణ రైల్వే పరిధిలో 72 రైళ్లకు గాను 38 రైళ్లకు నోటిఫికేషన్ ఇచ్చారు

తూర్పు మధ్య రైల్వే పరిధిలో 64 రైళ్లకు గాను 38 రైళ్లకు నోటిఫికేషన్ ఇచ్చారు.

ఈశాన్య రైల్వే పరిధిలో 52 రైళ్లకుగాను 34 రైళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు

ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో 28 రైళ్లకుకు ఆమోదం తెలపగా.. వాటిల్లో 18 రైళ్లకు నోటిఫికేషన్ జారీ చేశారు.


పశ్చిమ మధ్య రైల్వే పరిధిలో 28 రైళ్లకు ఆమోదం తెలపగా.. వాటిల్లో 18 రైళ్లను నోటిఫై చేశారు.

తూర్పు రైల్వే పరిధిలో 24 రైళ్లకు గాను 10 రైళ్లను నోటిఫై చేశారు

ఇక సౌత్ ఈస్టర్న్ రైల్వే పరిధిలో 20 రైళ్లకు ఆమోదం లభించగా.. వాటిల్లో 18 రైళ్లను నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే పరిధిలో 10 రైళ్లకు ఆమోదం తెలపగా.. వాటిల్లో 8 రైళ్లకు పచ్చజెండా ఊపారు

# మీరు ఇచ్చిన అప్పు సేఫ్‌గా తిరిగి రావాలంటే.. ప్రామిసరీ నోటులో ఈ 5 తప్పులు అస్సలు చేయకండి!




డబ్బు అవసరానికి ఎవరికైనా అప్పు ఇచ్చినప్పుడు, కేవలం నమ్మకంతో ఇస్తే ఒక్కోసారి అసలుకే ఎసరు రావచ్చు. అందుకే చట్టపరమైన రక్షణ కోసం ప్రామిసరీ నోటు రాసుకోవడం ఉత్తమం. అయితే, చిన్న పొరపాట్లు జరిగినా ఈ నోటు కోర్టులో చెల్లకుండా పోయే ప్రమాదం ఉంది. అందుకే ప్రామిసరీ నోట్ రాసుకునే వారు ఈ కింది సూచనలు తప్పక పాటించాలి. ఇవి మీ డబ్బుకు భద్రతనిస్తాయి. అవేంటో పూర్తి వివరాల్లోకి వెళితే.. ప్రామిసరీ నోటు అనేది అప్పు ఇచ్చేవారికి, పుచ్చుకునేవారికి మధ్య ఉండే ఒక కీలకమైన చట్టపరమైన పత్రం. ఇది కోర్టులో చెల్లుబాటు కావాలంటే దానిపై ఖచ్చితంగా పాటించాల్సిన నియమాలు కొన్ని ఉన్నాయి. అప్పు ఇచ్చేటప్పుడు రాసుకునే ప్రామిసరీ నోటు (ౡతీశీఎఱంంశీతీవ చీశీవ) చట్టబద్ధంగా చెల్లుబాటు కావాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తప్పక తెలిసి ఉండాలి. డబ్బు తిరిగి రాబట్టుకోవడంలో ఇబ్బందులు కలగకుండా ఉండటానికి ఈ నియమాలు పాటించడం చాలా ముఖ్యం.

### ప్రామిసరీ నోటు చెల్లుబాటు కావాలంటే ఉండాల్సినవి:

రెవెన్యూ స్టాంపు: ప్రామిసరీ నోటుపై నిర్దేశించిన విలువ కలిగిన రెవెన్యూ స్టాంపు ఉండాలి. ఆ స్టాంపుపైనే అప్పు తీసుకున్న వ్యక్తి సంతకం లేదా వేలిముద్ర వేయాలి. స్టాంపు లేని నోటు చట్టబద్ధంగా చెల్లదు.

స్పష్టమైన వివరాలు: అప్పు తీసుకున్న వ్యక్తి పూర్తి పేరు, తండ్రి పేరు, చిరునామా నమోదు చేయాలి. అప్పుగా తీసుకున్న మొత్తాన్ని అక్షరాలలో, అంకెల్లో స్పష్టంగా రాయాలి. అలాగే వడ్డీ రేటును కూడా ముందే ఖరారు చేసి రాయడం ముఖ్యం.

సాక్షుల సంతకాలు: నోటు రాసేటప్పుడు కనీసం ఇద్దరు సాక్షులు ఉండాలి. అప్పు ఇచ్చేటప్పుడు వారు అక్కడే ఉన్నారని నిరూపించడానికి వారి సంతకాలు, చిరునామాలు అవసరం.

తేదీ, సమయం: నోటుపై తేదీ చాలా కీలకం. ఎందుకంటే ప్రామిసరీ నోటు రాసిన తేదీ నుండి మూడేళ్ల వరకు మాత్రమే దాని కాలపరిమితి ఉంటుంది.

కాలపరిమితి జాగ్రత్త: మూడేళ్ల గడువు ముగియడానికి ముందే అప్పు తీసుకున్న వ్యక్తి నుండి వడ్డీ లేదా అసలులో కొంత భాగం కట్టించుకుని నోటు వెనుక సంతకం చేయించుకోవాలి. దీనివల్ల నోటు కాలపరిమితి మరో మూడేళ్లు పెరుగుతుంది. లేనిపక్షంలో కోర్టులో దావా వేయడానికి అవకాశం ఉండదు. అప్పు ఇచ్చేటప్పుడు ప్రామిసరీ నోటుతో పాటు వీలైతే చెక్కును కూడా హామీగా తీసుకోవడం అదనపు భద్రతను ఇస్తుంది. చట్టపరమైన నిబంధనలు పాటిస్తే మీ కష్టార్జితం వృథా కాకుండా ఉంటుంది.

# రోల్డ్ గోల్డ్ నగలు నల్లబడ్డాయా..? ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఇంట్లోనే కొత్తవాటిలా మెరిపించండిలా!




వన్ గ్రామ్, రోల్డ్ గోల్డ్ ఆభరణాలు వాడేకొద్దీ తమ సహజ సిద్ధమైన మెరుపును కోల్పోయి నల్లగా మారుతుంటాయి. వీటిని తిరిగి మెరిపించడానికి బయట పాలిష్ చేయించాలంటే డబ్బు ఖర్చుతో కూడుకున్న పని. అయితే, మన వంటగదిలో ఉండే కొన్ని వస్తువులతోనే ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చని తెలిస్తే ఎగిరి గంతేస్తారు. అదేలాగో పూర్తి డిటెల్స్ ఇప్పుడు చూద్దాం. సమ్మర్ ఎండలు మాత్రమే కాదు.. బంగారం ధరలు కూడా భగ్గుమంటున్నాయి. సామాన్యులకు పసిడి కొనాలంటే షాక్ తగేలేలా ఉంది. అందుకే గోల్డ్ కొనలేని వారంతా ఇప్పుడు వన్‌గ్రామ్ గోల్డ్ నగలనే ఎక్కువగా ధరిస్తున్నారు. అయితే, ఈ రోల్డ్ గోల్డ్, వన్ గ్రామ్ బంగారు ఆభరణాలు వాడిన కొద్ది రోజులకే రంగు మారి నల్లబడిపోతుంటాయి. వాటికి తిరిగి పాలిష్ చేయించాలంటే ప్రతి సారి డబ్బు ఖర్చుతో కూడుకున్న పని. కానీ, వాటి రంగు మారినా లేదా మెరుపు తగ్గినప్పుడు రూపాయి ఖర్చు లేకుండా ఇంట్లోనే వాటిని కొత్తవాటిలా మెరిపించే సులభమైన పద్ధతి ఇక్కడ ఉంది.

దీనికి కావలసిన పదార్థాలు:

బేకింగ్ సోడా (1 స్పూన్)

క్విడ్ డిటర్జెంట్ లేదా విమ్ (1 స్పూన్)

ఉప్పు (1 స్పూన్)

వెనిగర్ (అర టీ గ్లాస్)

పసుపు (1 టీ స్పూన్)

ఇప్పుడు ఒక స్టీల్ బౌల్ తీసుకుని అందులో మీరు శుభ్రం చేయాలనుకుంటున్న నగలను ఉంచండి. నగలు ఉన్న గిన్నెలో బేకింగ్ సోడా, నిమ్మరసం, డిటర్జెంట్, ఉప్పు, వెనిగర్ వేయండి. వెనిగర్ వేయగానే ఈ మిశ్రమం పొంగుతుంది. ఈ గిన్నెను స్టవ్ మీద పెట్టి సిమ్ నుండి మీడియం మంటలో సుమారు 10 నిమిషాల పాటు ఉడికించాలి. ఉడికించడం మొదలుపెట్టిన 7 నిమిషాల తర్వాత ఒక టీ స్పూన్ పసుపును అందులో కలపాలి. మిగిలిన 3 నిమిషాలు పసుపుతో పాటు ఉడికించాలి. 10 నిమిషాల తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, మిశ్రమం గోరువెచ్చగా అయ్యే వరకు వేచి ఉండాలి. అనంతరం నగలను తీసి స్వచ్ఛమైన నీటిలో ఒకటికి రెండుసార్లు శుభ్రంగా కడగాలి.

# ట్రైన్ కోచ్‌లపై ఐదు అంకెల నెంబర్లు ఎందుకుంటాయి..? నెంబర్ల వెనుక అసలు రహస్యం ఇదే..




మీరు ట్రైన్ల బోగీలను పరిశీలిస్తే.. ప్రతీ బోగీపై ఐదు నెంబర్లతో కూడిన ఒక నెంబర్ రాసి ఉంటుంది. అయితే దానికి అర్థం ఏంటి అనేది చాలామంది పట్టించుకోరు. కానీ దాని వెనుక చాలా అర్థం ఉంది. ట్రైన్ చరిత్రను మీరు దాని ద్వారా తెలుసుకోవచ్చు. రైళ్లకు సంబంధించిన కొన్ని విషయాలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. ప్రత్యేక నెంబర్లు, అక్షరాలు అందరికీ ఆసక్తిని కలిగిస్తాయి. ట్రైన్ల బోగీలపై కనిపించే నెంబర్లు, సింబల్స్, బోర్డుల గురించి చాలామందికి తెలియని విషయాలు చాలానే ఉన్నాయి. కొంతమంది వీటిని పట్టించుకోరు. కానీ కొంతమందికి వీటి వెనుక అర్థం ఏంటనేది తెలుసుకునేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తూ ఉంటారు. మీరు ట్రైన్ల బోగీలను చూస్తే ప్రతీ కోచ్‌పై ఒక ప్రత్యేకమైన నెంబర్ ఉంటుంది. ఒక్కొ బోగీపై ఒక్కో ఐదు అంకెల నెంబర్ ఉంటుంది. దీనికి అర్థం ఏంటి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

### ఐదు అంకెలు ఎందుకు..?

రైలు బోగీలపై ఐదు నెంబర్లతో కూడిన ఒక ప్రత్యేకమైన నెంబర్ ఉంటుంది. రైలు బోగీ ఎప్పుడు తయారైంది.. ఏ రకమైన బోగీ అనే సమాచారం దీని గురించి తెలుసుకోవచ్చు. నెంబర్‌ను రెండు పార్టులుగా విభజించడం వల్ల దాని వెనక ఉన్న అర్థం తెలుసుకోవచ్చు. మొదటి రెండు నెంబర్లు బోగీ ఏ సంవత్సరంలో తయారు చేశారు అనేది తెలియజేస్తుంది. ఉదాహరణకు 97208 అని నెంబర్ ఉంటే.. 1997లో తయారుచేశారని అర్థం. ఇక 05497 అని ఉంటే 2025లో తయారైందని అర్థం. ఇక చివరి మూడు అంకెల విషయానికొస్తే.. అవి టైప్ ఆఫ్ బోగీని సూచిస్తాయి. అంటే జనరల్, ఏసీ కోచ్, స్లీపర్ కోచ్‌లను సూచిస్తుంది. ఉదాహరణకు చివరి మూడు అంకెలు 001 నుంచి 200 మధ్యలో ఉంటే ఏసీ క్లాస్ బోగీ అని అర్థం.

### సులువుగా గుర్తించొచ్చు..

ఇక 200 నుంచి 400 మధ్యలో ఉంటే స్లీపర్ క్లాస్ కోచ్‌గా చెప్పుకొవచ్చు. ఇక 400 నుంచి 600 మధ్యలో ఉంటే జనరల్ కోచ్ అని అర్థం. ఇక 600 నుంచి 700 మధ్యలో ఉంటే సెకండ్ క్లాస్ కోచ్‌గా చెప్పుకోవచ్చు. ఇక లాస్ట్ త్రీ డిజిట్స్ 800 కంటే ఎక్కువగా ఉంటే అది మెయిల్, జనరేటర్, ప్యాంట్రీ కోచ్ అని అర్థం. రైళ్లల్లో ప్రయాణాలు చేసేవారు వీటి గురించి తెలుసుకోవడం వల్ల మీ ప్రయాణం సులభతరం అవుతుంది. కోచ్‌లను సులువుగా గుర్తు పట్టవచ్చు. దీని ద్వారా వేగంగా బోర్డింగ్ అవ్వొచ్చు. వీటిని తెలుసుకోవడం వల్ల ప్రయాణికులకు చాలా ఉపయోగం ఉంటుంది. కానీ చాలామంది ఈ నెంబర్ల గురించి అసలు పట్టించుకోరు. ఇంకా ట్రైన్ బోగీలపై కనిపించే సింబల్స్ వెనుక అనేక అర్థాలు ఉంటాయి. ట్రైన్ చరిత్రను మనం ఈ నెంబర్ల ద్వారా తెలుసుకోవచ్చు. రైళ్ల గురించి సమాచారం తెలుసుకునేందుకు, భద్రతలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

# మీ ఫోన్‌లో ఇంటర్నెట్ లేకపోయినా యూపీఐ పేమెంట్స్ చేయొచ్చు.. స్మార్ట్ ఫోన్ కూడా అక్కర్లేదు ఎలా అంటే..?




మీ దగ్గర స్మార్ట్‌ఫోన్ లేదా..? మీ ఫోన్లో ఇంటర్నెట్ లేదా.. అయితే మీరు యూపీఐ చెల్లింపులు సులువుగా చేయవచ్చు. ఇందుకోసం ఎన్‌పీసీఐ అనేక ఆప్షన్లు తీసుకొచ్చింది. వీటి ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం లేనప్పుడు కూడా సెకన్లలోనే పేమెంట్స్ చేసే వెసులుబాటు ఉంది. దేశంలో యూపీఐ అందుబాటులోకి వచ్చాక బ్యాంకింగ్ ట్రాన్సాక్షన్లలో వేగం పెరిగింది. సెకన్లలోనే లావాదేవీలు చేసుకునే సౌకర్యం రావడంతో దీని వినియోగం అనేది పెరిగింది. ప్రతీ ఏడాది రికార్డ్ స్థాయిలో యూపీఐ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నట్లు ప్రభుత్వం గణాంకాలు చెబుతున్నాయి. యూపీఐ వచ్చాక బ్యాంక్‌కు వెళ్లాల్సిన పని తప్పింది. ఇంటి నుంచే బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, డబ్బులు ఇతరులకు పంపించడం, ఇతరుల నుంచి డబ్బులు పొందటం లాంటి పనులు సెకన్లలోనే జరిగిపోతున్నాయి. ఇక యూపీఐ యాప్స్ కూడా బోల్డన్నీ వచ్చేస్తున్నాయి. ఇప్పటికే బ్యాంకింగ్ యాప్స్‌తో పాటు ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు కొత్తగా యూపీఐ యాప్స్ తెస్తున్నాయి.

### ఇంటర్నెట్ లేకపోయినా పేమెంట్స్

అయితే యూపీఐ పేమెంట్స్ చేయాలంటే స్మార్ట్ ఫోన్‌తో పాటు అందులో ఇంటర్నెట్ ఉండాలని చాలామంది అనుకుంటుంటారు. అయతే ఇంటర్నెట్ లేకపోయినా, మీ దగ్గర స్మార్ట్ ఫోన్ లేకపోయినా యూపీఐ చెల్లింపులు చేయవచ్చు. ఇందుకోసం 4 మార్గాలు ఉన్నాయి. చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం ఉండదు. దీంతో ప్రభుత్వ సంస్థ అయిన ఎన్‌పీసీఐ ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్ లేకపోయినా పేమెంట్స్ చేసే సౌకర్యాన్ని కల్పిస్తోంది. మిస్డ్ కాల్, ఐవీఆర్ విధానం, ఫీచర్ ఫోన్ కోసం ప్రత్యేక యాప్ లాంటివి ఉన్నాయి.

### మిస్డ్ కాల్ ద్వారా..


080 4516 3666, 080 4516 3581, 6366 200 200 నెంబర్ల ద్వారా మీరు యూపీఐ పేమెంట్స్ చేయవచ్చు. ఐవీఆర్ నెంబర్‌కు కాల్ చేసి లావాదేవీ విధానాన్ని ఎంచుకోవాలి. ఆ తర్వాత యూపీఐని నమోదు చేస్తే సరిపోతుంది. ఇక వ్యాపార సంస్థ అందించిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా కూడా డబ్బులు చెల్లించవచ్చు. మీరు నెంబర్‌కు కాల్ చేశాక ఐవీఆర్ కాల్ వస్తుంది. అందులో మీరు డబ్బు బదిలీ చేయాలనుకుంటున్నారనేది నిర్ధారించాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీరు ఎంత చెల్లించాలనేది ఎంటర్ చేయాలి. యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే డబ్బులు బదిలీ అవుతాయి.

### ప్రత్యేక యాప్

ఇక ఫీచర్ ఫోన్ల కోసం డిజిటల్ సొల్యూషన్ అనే యాప్ తీసుకొచ్చారు. దీనిని గుప్ షప్, ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్, జీయోపే, జియో పేమెంట్స్ బ్యాంకుతో కలిసి అభివృద్ధి చేశారు. కెమెరా ఉన్న ఫోన్ల నుంచి స్కాన్ అండ్ పే ఉపయోగించి దీని ద్వారా చెల్లింపులు చేయాలి. యాప్‌ను ఓపెన్ చేశాక నంబర్ ఎంటర్ చేయాలి. బ్యాంక్ అకౌంట్ ఎంచుకోవాలి. ఓటీపీని ఎంటర్ చేసి యూపీఐ ఐడీని క్రియేట్ చేయాలి. పిన్‌ను సెట్ చేసుకుని చెల్లింపులు చేయాలి. ఇక నాలుగో విధానం మర్చంట్ టెర్మినల్, కస్టమర్ ఫోన్ మధ్య ఆడియో సిగ్నల్స్ ఉపయోగించి లావాదేవీలు చేయవచ్చు.

# పాపకు 21 ఏళ్లు నిండకుండానే ఖాతా డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా? రూల్స్ ఏం చెబుతున్నాయంటే?










సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) ఆడపిల్లల ఆర్థిక భవిష్యత్తుకు భద్రతనిచ్చే పథకం. దీర్ఘకాలిక పెట్టుబడికి ఇది ఉత్తమ ఎంపిక. అయితే, ఖాతా 21 సంవత్సరాలు పూర్తికాకముందే డబ్బు అవసరమైతే, బాలికకు 18 ఏళ్లు నిండిన లేదా 10వ తరగతి పూర్తిచేసిన తర్వాత, ఉన్నత విద్య లేదా వివాహం కోసం ఖాతాలోని మొత్తంలో 50 శాతం వరకు ముందస్తుగా ఉపసంహరించుకోవచ్చు.

ఆడపిల్లల భవిష్యత్తును ఆర్థికంగా భద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన (ఎస్‌ఎస్‌వై) పథకం దేశవ్యాప్తంగా విస్తృత ఆదరణ పొందుతోంది. దీర్ఘకాలిక పెట్టుబడిగా పన్ను మినహాయింపులతో కూడిన ఈ పథకం తల్లిదండ్రులకు ఆకర్షణీయమైన ఎంపికగా నిలుస్తోంది. అయితే ఖాతా పూర్తిగా 21 సంవత్సరాలు పూర్తికాకముందే డబ్బు అవసరమైతే ఏం చేయాలి అనే ప్రశ్న చాలా మందిలో ఉత్పన్నమవుతోంది.

**1 / 5**

ఈ పథకం ప్రకారం ఖాతా తెరవడానికి బాలిక వయస్సు 10 సంవత్సరాల లోపే ఉండాలి. ప్రతి సంవత్సరం కనీసం రూ.250 నుండి గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు జమ చేయవచ్చు. ముఖ్యంగా ఈ పథకానికి ఋఋఋ హోదా ఉండటంతో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం పన్ను మినహాయింపుకు లోబడి ఉంటాయి.

**2 / 5**

అయితే ముందస్తుగా డబ్బు ఉపసంహరణపై ప్రభుత్వం కొన్ని స్పష్టమైన నియమాలను విధించింది. బాలికకు 18 ఏళ్లు నిండిన తర్వాత లేదా 10వ తరగతి పూర్తి చేసిన తర్వాత, ఈ రెండింటిలో ఏది ముందైతే ఆ సమయంలో ఖాతాలో ఉన్న మొత్తం నుంచి గరిష్టంగా 50 శాతం వరకు మాత్రమే తీసుకునే అవకాశం ఉంది. ఇది ప్రధానంగా ఉన్నత విద్య లేదా వివాహ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని అనుమతించబడింది. అదనంగా ఈ మొత్తం ఒకేసారి లేదా గరిష్టంగా ఐదు వాయిదాల్లో తీసుకోవచ్చు.

**3 / 5**

పూర్తి ఉపసంహరణ మాత్రం ఖాతా ప్రారంభమైన 21 సంవత్సరాల తర్వాత మాత్రమే అనుమతించబడుతుంది. డబ్బు తీసుకునే సమయంలో ఫారం-3, విద్యా ఖర్చుల రసీదులు, జనన ధృవీకరణ పత్రం, గార్డియన్ ఖీజ వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.

**4 / 5**

మొత్తంగా చూస్తే సుకన్య సమృద్ధి యోజన దీర్ఘకాలిక లక్ష్యాలకు అనువైన పథకం. మధ్యలో డబ్బు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ, అది కేవలం అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఉపయోగించుకునేలా నియమాలు రూపొందించబడ్డాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com